చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

కొల్లాపూర్, నవంబర్ 12 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మినీ స్టేడియంలో ఆర్ఐడీ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయి క్రీడ పోటీలను మంత్రి జూపల్లి ప్రారంభించారు. కాగడతో మినీస్టేడియంలో పరిగెతి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తుందని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి కొల్లాపూర్ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల క్రీడాకారులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జోనల్‌స్థాయి క్రీడలు

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

అచ్చంపేట (లింగాల), నవంబర్ 12 : స్థానిక ఎస్సీ గురుకుల పాఠశాల క్రీడా వైభవంలో జరుగుతున్న 10వ జోన స్థాయి క్రీడలు మంగళవారం రెండో రోజు ముమ్మరంగా కొనసాగాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మొత్తం 13పాఠశాలలకు చెందిన 1,105 మంది విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చుతున్నారు. విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి, పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

మిత్రుడి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న తోటి మిత్రులు

తిమ్మాజిపేట, నవంబర్ 12 : అనారోగ్యంతో మృతిచెందిన మిత్రుడి కుటుంబానికి సహచర మిత్రులు ఆర్థిక సాయాన్ని అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన మునీరొద్దీన్ వారం క్రితం మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మునీర్‌కు ఇద్దరు సోదరీమణులు ఉండటం, వారు ఇతనిపై ఆధారపడుతున్నారు. అతడి కుటుంబాన్ని తాత్కాలికంగా ఆదుకోవాలని మునీర్‌తో కలసి చదువుకున్న మిత్రులు నిర్ణయించారు. అందరు కలసి రూ.26,500 మంగళవారం అతడి చెల్లెళ్లకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌గౌడ్, చంద్ర మౌళి, దిలీప్, షరీఫ్, సురేందర్‌రెడ్డి, రవి లతో పాటు, స్థానిక నాయకులు సలావుద్దీన్, ఇబ్రహీం, సైఫ్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే పూజలు

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అచ్చంపేట, నవంబర్ 12 : ఉమామహేశ్వర క్షేత్రాన్ని మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సందర్శించారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. స్వాతమివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానంలో నిత్యాన్నదానానికి రూ.25వేలు విరాళం అందజేశారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ప్రధాన అర్చకుడు వీరయ్య శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీసీఎస్‌ను తనిఖీ చేసిన సీఈవో

మాట్లాడుతున్న డీసీసీబీ సీఈవో పురుషోత్తంరావు

ఉప్పునుంతల, నవంబర్ 12 : ఉప్పునుంతల సింగిల్‌విండో కార్యాలయాన్ని మంగళవారం డీసీసీబీ ముఖ్య కార్యనిర్వహణాధికారి పురుషోత్తంరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది అన్ని రుణాలను కలిపి రూ.400కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు రూ.100కోట్లను వివిధ రుణాల కింద లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని అచ్చంపేట డీసీసీబీ బ్రాంచ్ నుంచే రూ.160కోట్లను రుణాలుగా అందజేసినట్లు తెలిపారు. ప్రాథమిక సహకార సంఘాల విషయాన్ని కొస్తే జిల్లావ్యాప్తంగా ఉప్పునుంతల, కొండనాగుల సంఘాలు చాలా బాగా పనిచేస్తున్నాయన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డీసీసీబీ ఆధీనంలో 78 సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల ఖరుకల్లా ఖాతాదారులకు మరింత సౌకర్యాన్ని కల్పించేందుకు ఫోన్ పే, గూగుల్‌పే సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనివల్ల రైతులకు చాలా ఉపయోగం ఉంటుందన్నారు.

గ్రూప్-3 పరీక్షను సజావుగా నిర్వహించాలి

- 33 కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ తప్పనిసరి
- కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 12 : జిల్లాలో ఈనెల 17,18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో గుర్తించి 33 పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో శిక్షణ తరగతులను నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు బిజినేపల్లి, తెలకపల్లి మండల కేంద్రాల్లో 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఇందులో 9,478 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. ఉదయం 10నుంచి 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీ పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు హిస్టరీ-పాలిటీ-సొసైటీ పేపర్-2, 18వ తేదీన ఉదయం 10నుంచి 12.30గంటలకు ఎకానమి డెవలప్‌మెంట్ పేపర్-3 పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా సమయానికి అరగంట ముందే చేరుకోవాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలన్నారు. కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారు, వెండి అనుమతి లేదన్నారు. సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కంటి చూపులేని వారికి టీజీపీఎస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రైబ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌శర్మ పాల్గొన్నారు.

ఈవీఎం గోదాము తనిఖీ :

నాగర్‌కర్నూల్‌లోని ఈవీఎంలను భద్ర పరిచిన గోదాములను మంగళవారం కలెక్టర్ సంతోష్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు. సీల్‌ను పరిశీలించి నిఘా సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది పటిష్ట భద్రత ఉండాలన్నారు. గోదాంకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, డీటీ రఘు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంకటయ్య, రామకృష్ణ, మహ్మద్‌హుస్సేన్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దు

వెల్దండ అంగన్‌వాడీలో రికార్డులను పరిశీలిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, నవంబర్ 12 : చిన్నారుల ఆరోగ్యంతో అధికారులు చెలగాటమాడొద్దని, అంగన్‌వాడీల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్రఫుడ్ కమిషన్ బృందం మండలంలో పర్యటించింది. ఈ సందర్భంగా వెల్దండలో రేషన్ షాపు, అంగన్‌వాడీ కేంద్రంలో బీసీ వసతిగృహం, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. రేషన్ షాపులకు వచ్చే బియ్యం సంచుల తూకం పరిశీలించారు. బియ్యం దిగుమతి, పంపిణీని ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. స్టాక్‌బోర్డులు, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్‌వాడీలో గుడ్లు, మురుకులు, శనగలు ఇతర పౌష్టికాహారం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. చిన్నారుల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దన్నారు. స్థానిక ఎమ్మార్సీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, జ్యోతి, ఆర్డీవో శ్రీనివాస్‌లు, డీఎస్‌వో శ్రీనివాసులు, తాసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఐసీడీఎస్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో ఫుడ్ కమిషన్ బృందం పర్యటన

వెల్దండ, నవంబర్ 12 : విద్యార్థినులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్‌బృందం చైర్మన్, సభ్యులు ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం తదితరులు ఉన్నారు.

ఆహార హక్కుకు భంగం కలిగించొద్దు

నాగర్‌కర్నూల్, నవంబర్ 12 : ఆహార హక్కును భంగం కలిగిస్తే చర్యలు తప్పవని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలుపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆహార కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, బుక్కాజ్యోతి, అదనపు కలెక్టర్ సీతారామారావు, సంబంధిత శాఖాధికారులు, కలెక్టర్ సంతోష్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. మొదట పౌరసరఫరాలు, ఐసీడీఎస్, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్నం భోజన పథకం, వైద్యశాఖ తదితర శాఖల అధికారులు, పాఠశాలల హెచ్ఎంలు, సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని కల్వకుర్తి, వెల్దండ, మండలాల్లో కమిషన్ సభ్యులతో కలిసి అంగన్‌వాడీలు, వసతిగృహాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధించి తనిఖీలు నిర్వహిచానన్నారు. అనంతరం కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చర్యలు తీసుకుంటుందన్నారు. హాస్టల్లో పౌష్టికాహారం అందేలా పర్యవేక్షిస్తామన్నారు. వెల్దండ మండలంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో వసతులపై ఫుడ్ కమిషన్ చైర్మన్ దృష్టికి రావడంతో వెంటనే పరిశీలించి నివేదికను సమర్పించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి, వెల్దండ తాసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

మెరుగైన వైద్యసేవలను అందించాలి

దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ రామకృష్ణ

ఉప్పునుంతల, నవంబర్ 12 : రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలని జిల్లా దవాఖాన సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. మందుల స్టోర్‌రూంను తనిఖీ చేసి రోగుల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ దవాఖానపై ప్రజలకు నమ్మకం కలిగేలా సిబ్బంది సమన్వయం పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సిబ్బంది కొరత కారణంగా అమ్రాబాద్ దవాఖాన నుంచి ఇద్దరు ఏఎన్ఎంలను డిప్యూటేషన్‌పై నియమించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్వప్న, శివతేజ ఉన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 12 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రంగారెడ్డి జిల్లాలో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించిందన్నారు. కానీ నేటికీ డిక్లరేషన్‌లో పేర్కొన్న ఏ ఒక్కటి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం మారితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నో ఆశలతో ఉన్న యువతను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన అంశాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గీత, మాజీ జిల్లా కార్యదర్శి అశోక్, నాయకులు మధు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పల్కపల్లి జీపీ నిధులపై విచారణ

అచ్చంపేట రూరల్, నవంబర్ 12 : మండలంలోని పల్కపల్లిలో పంచాయతీ నిధుల దుర్వినియోగం అభియోగంపై మంగళవారం డీఎల్‌పీవో వెంకటప్రసాద్, ఎంపీఈవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపారు. పంచాయతీ కార్యదర్శులు నిధులు దుర్వినియోగం చేశారని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు వచ్చి విచారణ చేసి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విచారణలో నిధులు దుర్వినియోగమైనట్లు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సర్వీసులపై అవగాహన కలిగి ఉండాలి

- ఈ డిస్ట్రిక్ మేనేజర్ నరేశ్

సమావేశంలో మాట్లాడుతున్న ఈడీఎం నరేశ్

నాగర్‌కర్నూల్, నవంబర్ 12 : మీసేవా నిర్వాహకులు రాబోయే నూతన సర్వీసులపై అవగాహన కలిగి ఉండాలని ఈ డస్ట్రిక్ మేనేజర్ నరేశ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిధిలోని అన్ని మీసేవా కేంద్రాల ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. మీ కేంద్రాల నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం సేవలకు ప్రజల నుండి రుసుము తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఎం శ్రీనివాస్, జిల్లాలోని అన్నికేంద్రాల ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

బిజినేపల్లి, నవంబర్ 12 : మండలకేంద్రంలో విద్యాధికారి కార్యాలయం వద్ద మంగళవారం పాఠ్యపుస్తకాలను ఇన్‌చార్జి ఎంఈవో రఘునందన్‌శర్మ ఉపాధ్యాయులకు అందజేశారు. రెండో భాగానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.

2 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, తిరుపతయ్య ఉన్నారు.

గ్రామాలభివృద్ధికి పెద్దపీట

పెద్దకొత్తపల్లి, నవంబర్ 12 : గ్రామాలు అభివృద్ధి జరిగినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతోందని మాజీ ఎంపీపీ సూర్యప్ర తాప్‌గౌడ్ అన్నారు. మంగళవారం వెన్నచెర్ల-గన్యావుల మధ్య బీటీ రోడ్డు నిర్మాణ పనుల కోసం మాజీ ఎంపీపీ సంబంధిత అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించారు.

మత్స్య సహకార కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి, నవంబర్ 12 : మండల కేంద్రంలో మంగళవారం మత్స్యకారుల సహకార కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా రాముడు, కార్యదర్శిగా ఆంజనేయులు, సహాయకార్యదర్శిగా స్వామి, జగన్మోహన్, కోశాధికారిగా స్వామి కార్యవర్గ సభ్యులుగా బాల స్వామి, బాలకృష్ణ, కురుమయ్య, ఈశ్వరయ్యలను ఎన్నుకున్నారు. సమావేశంలో వెంకటస్వామి, మల్లేశ్, సైదులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

బల్మూర్, నవంబర్12 : ఈనెల 24,25వ తేదీల్లో సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. మంగళవారం నర్సాయపల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేశ్యానాయక్, శంకర్‌నాయక్, రాయుడు, ఆంజి, మల్లేశ్, నాగరాజు, రాజు, శ్రీకాంత్ ఉన్నారు.

నిరుపేదలకు అండగా ఉండాలి

చారకొండ, నవంబర్ 12 : నిరుపేదలకు అండగా ఉండటమే తన లక్ష్యమని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లావణ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన యువతి రేవతికి తన తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. ఒంటరిగా ఉంటూ జీవనం గడుపుతున్న ఆమె వివాహానికి మంగళవారం రూ.10వేలు అందజేసి అండగా నిలిచారు.

స్వాములకు దుస్తులు అందజేత

పూజలు చేస్తున్న అయ్యప్పస్వాములు

అచ్చంపేట, నవంబర్ 12 : అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట గ్రామంలో సోమవారం అయ్యప్ప మాల ధారణ స్వాములకు జెన్‌కో ఉద్యోగి క్యామ రమేశ్ దుస్తులను అందజేశారు.గ్రామంలో అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హనుమంతు, చంద్రశేఖర్, రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాల పంపిణీ

పెంట్లవెల్లి, నవంబర్ 12 : పశు సంపదను కాపాడుకోవాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేస్తుందని మండల పశువైద్యాధికారిణి మౌనిక అన్నారు. మంగళవారం సిబ్బందితో కలిసి జటప్రోలులో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్, గోపాల మిత్ర సూరి బాబు, నర్సింహ పాల్గొన్నారు.

మురుగుకాల్వ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

కల్వకుర్తి, నవంబర్ 12 : మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పిలుపునిచ్చారు. టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్డు, మురుగుకాల్వల నిర్మాణాలను మంగళవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, ఏఈ షబ్బీర్‌అహ్మద్, పాల్గొన్నారు.

హోటళ్లలో అధికారుల తనిఖీలు

- పలువురికి నోటీసులు అందజేత

హోటళ్లలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్

తిమ్మాజిపేట, నవంబర్ 12 : మండలకేంద్రంలో పలు హోటళ్లను నాగర్‌కర్నూల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ తనిఖీ చేశారు. హోటళ్లలో కల్తీ నూనెలు, ఇతర పదార్థాలు వాడుతున్నారన్న సమాచారం మేరకు ఆయన తనిఖీలు నిర్వహించారు. స్థానిక వైన్స్ దుకాణం వద్ద ఆహార పదార్థాలు శుభ్రంగా ఉంచుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు లైసెన్స్‌లు లేక పోవడంపై నోటీసులు జారీ చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్లలో అపరిశుభ్రత ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నోటీసులు జారీ చేసి శాంపిళ్లు తీసుకున్నారు. వాటి పరీక్షల కోసం పంపినట్లు ఆయన తెలిపారు.

పత్తికి మద్దతుధర కల్పించాలి

తాడూరు, నవంబరు 12 : పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యాపారస్తులు కాంటాలను తూనిక కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలకార్యదర్శి కాశన్న, ఆంజనేయులు, వెంకటస్వామి, శంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలి

లింగాల, నవంబర్ 12 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని ధారారం, రాయవరం గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

అచ్చంపేట (లింగాల), నవంబర్ 12 : యువత చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఎస్సై నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని అంబట్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో డ్రగ్, ఆన్ లైన్ గేమ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్ల తొందరకు ఆకర్షితులై చదువుకు దూరమవుతున్నారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలు అదుపు

సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంషుద్దీన్

చారకొండ, నవంబర్ 12 : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని ఎస్సై శంషుద్దీన్ అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారస్తులు, గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు, వ్యాపారస్తులు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాం గౌడ్‌తో పాటు వ్యాపారుస్తులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకురావాలి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 12 : గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధిలో దాతలు ముందుకురావాలని సుద్దకల్ యూపీఎస్ హెచ్ఎం కాల్యా కోరారు. మంగళవారం యూపీఎస్ పాఠశాలలో తరగతిగదుల మరమ్మతులకు గ్రామమాజీ వార్డుసభ్యుడు ఆంజనేయులు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్సీన్‌బేగం, సునీత, మెగులాల్, రామస్వామి, ఆంజనేయులు, సాయిలు ఉన్నారు.

వేరుశనగకు మందులను పిచికారీ చేయాలి

వంగూరు, నవంబర్ 12 : వేరుశనగ పంటకు వచ్చే తెగుళ్ల నివారణ కోసం రైతులు సకాలంలో మందులను పిచికారీ చేసి పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని కోరారు. పొల్కంపల్లిలో ఓ రైతు సాగుచేసిన వేరుశనగ పంటను మంగళవారం ఏవో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేరుశనగ పంటలో ఆకు తొలిచే పురుగు తీవ్రమైందని వాటి నివారణకు మందులను పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో హరిణి, పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

నాగర్‌కర్నూల్, నవంబర్ 12 : అత్తింటి వేధింపులు తాళలేక ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన బిజినేపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. కుటుంబ